వైభవంగా ఎంగిలిపూల బతుకమ్మ



మల్లాపూర్ కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో..

ఉప్పల్ జోన్ బృందం: పువ్వులను పూజించే గొప్ప పండగ, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయం, వారసత్వాన్ని చాటిచెప్పే కమనీయ దృశ్యం బతుకమ్మ పండగ. శనివారం తొలిరోజు ఎంగిలిపూల బతుకమ్మతో ఉత్సవాలు ప్రారంభయ్యాయి. ఎటు చూసినా సందడే కనిపించింది.



మేడిపల్లిలోని అనురాధ అపార్ట్‌మెంట్ బ్లాక్-సీలో బతుకమ్మ వేడుకలు



బతుకమ్మ వేడుకల్లో ఉపాధ్యాయులు



అల్వాల్‌లో బతుకమ్మ వేడుకల్లో కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్‌రెడ్డి



గౌతంనగర్ పరిధిలోని దయానంద్‌నగర్‌లో..



అన్నపూర్ణకాలనీలోని శ్రీనికేతన్ పాఠశాలలో..



కుషాయిగూడలోని అక్షర ఇంటర్నేషనల్ స్కూల్లో..



నాచారం దక్కన్ స్ప్రింగ్స్ గ్లోబల్ స్కూల్లో..



కళా జయ అపార్ట్‌మెంట్‌లో..



ఉప్పల్ గణేశ్‌నగర్‌లో ..

ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపు ఖాయం

ఎంబీసీ చైర్మన్ నందికంటి శ్రీధర్



బీఆర్ఎస్ సమావేశంలో ఎంబీసీ చైర్మన్ నందికంటి శ్రీధర్

అల్వాల్: రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపు ఖాయయని ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ నందికంటి శ్రీధర్ అన్నారు. శనివారం మచ్చబొల్లారం డివిజన్ పరిధిలోని సూర్యనగర్‌లో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ గెలుపునకు కృషిచేయాని నాయకులు, కార్యకర్తలకు సూచించారు. కార్యక్రమంలో నాయకులు పరమేష్, డోలి రమేష్, నేమూరి శ్రీధర్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, సీఎల్.యాదగిరి, జ్యోతిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించాలి

బీజేపీ గోవా రాష్ట్ర అధ్యక్షుడు ఎం.పి.సదానంద

అల్వాల్: బీఆర్ఎస్ ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లి.. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఉందని బీజేపీ గోవా రాష్ట్ర అధ్యక్షుడు ఎం.పి.సదానంద అన్నారు. నేరేడ్‌మెట్‌లోని సరస్వతి ఫంక్షన్ హాల్‌లో మల్కాజిగిరి కన్వీనర్ పి.సదానంద్‌గౌడ్ అధ్యక్షతన శనివారం సోషల్ మీడియా, అసెంబ్లీ కార్యవర్గ సమావేశం జరిగింది. కార్యక్రమానికి గోవా రాష్ట్ర అధ్యక్షులు సదానంద, కర్ణాటక మాజీ మంత్రివర్యులు కె.సుధాకర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పార్టీ సంస్థాగత అంశాలు, సామాజిక మాధ్యమాల్లో బీఆర్ఎస్ ప్రభుత్వ వ్యతిరేక విధానాలు, వైఫల్యాలపై అనుసరించాల్సిన విధానాలపై చర్చించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ ఎన్.రాంచందర్‌రావు, మాజీ ఎమ్మెల్యే ఆకుల రాజేందర్, జిల్లా అధ్యక్షుడు పన్నాల హరీష్‌రెడ్డి, బీజేవైఎం జాతీయ నాయకులు సాయిప్రసాద్, బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు భానుప్రకాష్, పార్లమెంట్ కన్వీనర్ ఆర్‌కే. శ్రీనివాస్, వీకే.మహేష్, జీకే.హన్మంతరావు, గోపు రమణారెడ్డి, సత్యనారాయణబాబు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బీజేపీ నేత

సంక్షేమాన్ని మరచిన బీఆర్ఎస్

కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్‌యాదవ్

బోడుప్పల్: బీఆర్ఎస్ ప్రభుత్వం సంక్షేమాన్ని మరిచి, ప్రజావ్యతిరేక విధానాలకు పాల్పడుతోందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్‌యాదవ్ అన్నారు. బోడుప్పల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పోగుల నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో శనివారం గడప గడపకూ కాంగ్రెస్ కార్యక్రమంలో భాగంగా సూర్యహిల్స్, బొమ్మక్ శాంతమ్మ గార్డెన్, నవోదయ కాలనీ, వెస్ట్ బాలాజీహిల్స్ కాలనీ, మెక్‌డాల్స్ కాలనీ, హేమానగర్, ఈదయ్యనగర్ కాలనీలో నిర్వహించిన ప్రచారంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజలకు వివరిస్తున్నట్లు వెల్లడించారు. ప్రజల నుంచి కాంగ్రెస్ పార్టీకి మంచి స్పందన లభిస్తోందన్నారు. కాంగ్రెస్ గెలుపులో యువత, మహిళలు, వయోవృద్ధులు కీలకపాత్ర పోషించాలన్నారు. కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గ బీ బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిశోర్‌గౌడ్, కార్పొరేటర్లు బొమ్మక్ కళ్యాణ్ కుమార్, తోటకూర అజయ్‌యాదవ్, పార్టీ ప్రధాన కార్యదర్శులు కొత్త ప్రభాకర్‌గౌడ్, విశ్వం గుప్తా, నేతలు బొమ్మక్ రమేష్, తోటకూర అశోక్‌యాదవ్, హరినాథ్‌రెడ్డి, పోగుల వీరారెడ్డి, రాపోలు రామస్వామి పాల్గొన్నారు.



గడప గడప ప్రచారంలో వజ్రేష్‌యాదవ్

గ్యారెంటీ పథకాలు పేద ప్రజలకు వరం

ఏ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎంపీఆర్



ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ నేతలు

రామంతాపూర్: గడపగడపకూ కాంగ్రెస్ కార్యక్రమంలో భాగంగా శనివారం ఉప్పల్ నియోజకవర్గ ఏ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మందముల పరమేశ్వర్‌రెడ్డి కార్యకర్తలు, నేతలతో కలిసి ఇంటింటికీ తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీల సంక్షేమ పథకాలతో పాటు డిక్లరేషన్ల గురించి ప్రజలకు వివరిస్తూ పర్యటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉప్పల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ గెలుపు ఖాయమని కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీల సంక్షేమ పథకాలు పేదప్రజలకు వరం లాంటివన్నారు. కార్యక్రమంలో టీపీసీసీ ప్రతినిధి తోఫిక్, మురళీగౌడ్, లూకాస్, శ్రీకాంత్ యాదవ్, ఉపేందర్‌రెడ్డి, ముత్యాలబాబు తదితరులు పాల్గొన్నారు.

మైనంపల్లికి అల్వాల్ చికెన్ షాప్స్ ఓనర్స్ మద్దతు



మైనంపల్లి సమక్షంలో కాంగ్రెస్‌లో చేసిన చికెన్ షాప్స్ యజమానులు

మల్కాజిగిరి: రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపించాలని మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు పిలుపునిచ్చారు. మల్కాజిగిరి, అల్వాల్ చికెన్ షాప్స్ ఓనర్స్ వెల్ఫేర్ అసోషియేషన్ అధ్యక్షుడు గడ్డమీది రాజు ఆధ్వర్యంలో సుమారు 550 మంది బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరారు. రాజు మాట్లాడుతూ ఎమ్మెల్యే ఆదేశాల మేరకు గ్రేటర్ ఎన్నికల్లో నేరెడ్‌మెట్ డివిజన్ కార్పొరేటర్ గెలుపు కోసం పనిచేశామన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో సంపూర్ణంగా మైనంపల్లి హన్మంతరావుకు మద్దతు పలుకుతున్నట్లు చెప్పారు. మైనంపల్లి మాట్లాడుతూ ప్రజా సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రవేశపెట్టిన ఆరు పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. అసోషియేషన్ నాయకులు రాజేష్, అజయ్‌గౌడ్, నాగేష్, గోపాల్, యాదవరెడ్డి, మహేష్, నరేందర్ రెడ్డి, శ్యామ్, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా..



మౌలాలి: గణేష్‌నగర్, భరత్‌నగర్, ఓల్డ్ మౌలాలిలో శనివారం ఎంబీసీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ నందికంటి శ్రీధర్ పర్యటించారు. ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పథకాలు ప్రతి ఒక్కరికీ అందుతున్నాయన్నారు. బీఆర్ఎస్ నాయకులు సత్యనారాయణ, అమీనుద్దీన్, వంశీ ముదిరాజ్, భాగ్యనందరావు, శ్రీనివాస్, కిరణ్, శ్రీనివాస్‌గౌడ్, అలీ, రాములు, సురేష్‌యాదవ్ పాల్గొన్నారు.

ఎన్నికలకు భారీ బందోబస్తు

అల్వాల్: ఎన్నికలు సజావుగా సాగేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందని, ఓటర్లు భయందోళనకు గురుకావద్దని అల్వాల్ సీఐ ఆనంద్ కిషోర్ అన్నారు. శనివారం అల్వాల్‌లోని పలు ప్రాంతాలలో పోలీస్ కవాతు నిర్వహించారు. సీఐ మాట్లాడుతూ అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. అనుమానస్పద పరిస్థితులు కనిపిస్తే పోలీసులకు సమాచారం అందించాలని స్థానికులకు సూచించారు.



క్లుప్తంగా...

నేటి నుంచి దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు

రామంతాపూర్: ప్రధాన రహదారిలోని పెద్ద చెరువు కట్ట ఎదురుగా ఉన్న కట్ట మైసమ్మ దేవాలయంలో ఈనెల 15న ఆదివారం నుంచి 23వ తేదీ సోమవారం వరకు దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ చైర్మన్ బండారు వెంకట్‌రావు తెలిపారు. ఉత్సవాల్లో అమ్మవారిని వివిధ దేవి అమ్మవార్ల అలంకరణలో దర్శనమిచ్చే విధంగా సర్వాంగ సుందరంగా అలంకరిస్తున్నామన్నారు.

ఆర్టీసీలో ప్రయాణించే వారికి నగదు ప్రోత్సాహకం

బోడుప్పల్: దసరా పండగ సందర్భంగా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే ప్రయాణికుల కోసం నగదు ప్రోత్సాహకాలను అందించనున్నట్లు చెంగిచర్ల డిపో మేనేజర్ కవిత వెల్లడించారు. చెంగిచర్లలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఈ నెల 21వ తేదీ నుంచి 23 వరకు, 28వ తేదీ నుంచి 30 వరకు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే ఐదుగురు మహిళలు, ఐదుగురు పురుషులకు రూ.9,900 నగదు బహుమతులను అందజేయనున్నట్లు వెల్లడించారు. ఈ నెల 15వ తేదీ నుంచి 29 వరకు టిక్కెట్ బుక్ చేసుకున్న వారికి 10 శాతం రాయితీ కల్పిస్తున్నట్లు వెల్లడించారు. అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

నేడు మొక్కలు, పక్షిగూళ్ల పంపిణీ

కాప్రా: పర్యావరణ, పక్షుల ప్రేమికుడు నంబూరి కృష్ణంరాజు ఆదివారం ఉచితంగా మొక్కలు, పక్షిగూళ్ల పంపిణీ చేయనున్నారు. సొంత ఖర్చులతో తన ఇంటి పక్కనున్న ఖాళీ స్థలంలో మొక్కలు పెంచి, పక్షిగూళ్లు తయారు చేయించి పర్యావరణ పరిరక్షణ కోసం తనవంతు బాధ్యతగా ఉచితంగా పంపిణీ చేస్తుంటాడు. ఇందులో భాగంగానే ఇవాళ మారేడు, ఉసిరి, నేరేడు, పనస వంటి మొదలైన పండ్ల మొక్కలతో పాటు పక్షిగూళ్లను ఉచితంగా పంపిణీ చేస్తానని ఆయన తెలిపాడు. ఆసక్తిగల వారు కాప్రా హైటెన్షన్ లైన్ ఈశ్వరిపురి కాలనీలో తన నివాసం వద్దకు వచ్చి ఉచితంగా తీసుకోవాలని తెలిపారు. ఫోన్: 99891 83004.

బీజేపీ అభ్యర్థిని గెలిపించాలి



సమావేశంలో బీజేపీ నాయకులు

మౌలాలి: రాబోయే ఎన్నికల్లో మల్కాజిగిరి నియోజకవర్గం నుంచి బీజేపీ అభ్యర్థిని గెలిపించడానికి కృషి చేయాలని కార్పొరేటర్ గున్నాల సునీతశేఖర్‌యాదవ్ పిలుపునిచ్చారు. శనివారం మౌలాలిలో కార్పొరేటర్ సునీత, డివిజన్ అధ్యక్షులు సాయిబాబు ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. నాయకులు శేఖర్‌యాదవ్, మోహన్‌యాదవ్, నాయకులు పాల్గొన్నారు.

మల్కాజిగిరి ఓటర్లు.. 4,68,822

● పెరిగిన మహిళా ఓటర్ల సంఖ్య ● గెలుపులో యువ ఓటర్లే కీలకం

మల్కాజిగిరి: మల్కాజిగిరి నియోజకవర్గంలో ఓటర్ల సంఖ్య ఘననీయంగా పెరిగింది. 2018వ సంవత్సరంలో 3,93,679 మంది ఓటర్లలో పురుషులు 2,00,209 మంది, మహిళలు 1,93,463 మంది, ఇతరులు ఏడుగురు ఉన్నారు. ప్రస్తుతం 4,68,822 ఓటర్లు ఉండగా వారిలో పురుషులు 2,36,804 మంది, మహిళలు 2,32,009 మంది, ఇతరులు 9 మంది ఉన్నారు. ఈ నెలాఖరు వరకు ఓటరు నమోదుకు అవకాశం ఉండటంతో ఓటర్ల సంఖ్య పెరిగే అవకాశం ఉంది. ఈసారి ఎన్నికల్లో యువ ఓటర్లు, మహిళా ఓటర్లు కీలకంగా మారనున్నారు.

- ◆ గత ఎన్నికల్లో కంటే ప్రస్తుతం ఓటర్ల సంఖ్య 19 శాతం పెరిగింది.
- ◆ పురుష ఓటర్ల సంఖ్య 18 శాతం పెరిగింది.
- ◆ మహిళా ఓటర్ల సంఖ్య 20 శాతం పెరిగింది.
- ◆ వంద ఏళ్ల పైబడిన ఓటర్లు 110 మంది ఉన్నారు.
- ◆ యువ ఓటర్లు 1,94,047 మంది ఉన్నారు.
- ◆ నూతన ఓటర్లు 6,461 మంది ఉన్నారు.

వయస్సు వారిగా ఓటర్ల వివరాలు

రేంజ్	పురుషులు	మహిళలు	ఇతరులు	మొత్తం
18-19	3,510	2,950	1	6,461
20-29	32,743	32,050	5	64,798
30-39	59,467	63,319	2	1,22,788
40-49	55,442	53,900	0	1,09,342
50-59	38,768	37,832	0	76,600
60-69	26,246	24,700	1	50,947
70-79	15,191	12,664	0	27,855
80-89	4,619	3,772	0	8,391
90-99	759	771	0	1,530
100-109	59	50	0	109
110-119	0	0	0	0
120	0	1	0	1
మొత్తం	2,36,804	2,32,009	9	4,68,822

కార్మికుల సంక్షేమానికి పెద్దపీట

బోడుప్పల్: కార్మికుల సంక్షేమానికి బీఆర్ఎస్ ప్రభుత్వం పెద్దపీట వేసిందని మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. బోడుప్పల్ బొమ్మక్ బాలయ్య ఫంక్షన్ హాల్‌లో శనివారం సెంట్రింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనం, 20వ వార్షికోత్సవ వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులంతా ఐక్యంగా ఉండి తమ సంక్షేమం కోసం కృషి చేయాలన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందన్నారు. మూడోసారి బీఆర్ఎస్‌ను గెలిపించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. సంఘం ప్రతినిధులు తమ సమస్యలపై మంత్రి మల్లారెడ్డికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో మేయర్ సామల బుచ్చిరెడ్డి, డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మీరవిగౌడ్, బీఆర్ఎస్ అధ్యక్షులు మంద సంజీవ్‌రెడ్డి, అసోసియేషన్ ప్రతినిధులు పరుశురాం, హరియాదవ్, వీరాస్వామి, మల్లేష్, వెంకట్‌రెడ్డి, ప్రతాప్, శ్రీకాంత్‌యాదవ్, శ్యామ్, యాదగిరి, శ్రీరాములు, స్వామి, శ్రీనివాస్, రవి యాదవ్, యాకబ్ పాల్గొన్నారు.



మల్లారెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న సంఘం ప్రతినిధులు

ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్య

- ● వ్యక్తిగత కారణాలతో అంటున్న పోలీసులు
- ● అధ్యాపకుడు మందలించడం వల్లే అంటున్న విద్యార్థి సంఘాలు

కుషాయిగూడ: ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్న ఘటన కుషాయిగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఈ విషయం శనివారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసులు వ్యక్తిగత కారణాలతో ఆత్మహత్యకు పాల్పడిందని చెబుతుండగా, విద్యార్థి సంఘాలు మాత్రం కళాశాల సిబ్బంది మందలించడం వల్లే ఆత్మహత్యకు పాల్పడిందని ఆరోపిస్తున్నారు. వివరాల్లోకి వెలితే.. మహేష్‌నగర్‌కు చెందిన ఓ మైనర్ బాలిక ఈసీఐఎల్‌లోని శ్రీమేధావి జూనియర్ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతోంది. శుక్రవారం కళాశాలకు వెళ్లిన ఆమె సాయంత్రం ఇంటికి వెళ్లి ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడి మృతిచెందింది. ఈ విషయం శనివారం వెలుగులోకి రావడంతో విద్యార్థి సంఘాల ప్రతినిధులు పెద్ద ఎత్తున కళాశాల వద్దకు చేరుకొని ఆందోళనకు దిగారు. కళాశాల అధ్యాపకుడు హరికృష్ణ మందలించడంతో మనస్థాపం చెందిన బాలిక ఆత్మహత్యకు పాల్పడిందని వారు ఆరోపించారు. విద్యార్థిని మృతికి కారణమైన అధ్యాపకుడిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, విద్యార్థిని కుటుంబ సభ్యులకు రూ.20 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. కాగా పోలీసులు మాత్రం ఆమె వ్యక్తిగత కారణాల వల్లే ఆత్మహత్యకు పాల్పడిందని తెలిపారు. విద్యార్థి సంఘాల ప్రతినిధులు టి.సత్యప్రసాద్, మహేష్, జయకృష్ణ, శివానంద్, లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఉప్పల్‌లో శతాధిక ఓటర్లు అర్ధ శతకంపైనే..

ఉప్పల్: ఉప్పల్ నియోజకవర్గ పరిధిలో శతాధిక ఓటర్లు అర్ధశతకంపైనే ఉన్నారు. 100 సంవత్సరాలు (100-109)పై బడిన ఓటర్లు 54కి పైగానే ఉన్నారు. వీరు కేవలం ఓటరు లిస్టులో ఉన్నవారు ఓటు హక్కు కలిగిన వారే.. జనాభా ప్రకారం చూస్తే మరో 50 మందికి పైగానే ఉన్నట్లు సమాచారం. ఓటరు జాబితా ప్రకారం ఇందులో పురుషులు 21 మంది, మహిళలు 33 మంది ఉన్నారు. ఆలాగే 90 నుంచి 99 సంవత్సరాల వయస్సు ఉన్న ఓటర్లు 1,192 ఉండగా అందులో 592 మంది పురుషులు, 600 మంది మహిళలు ఉన్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. 80-89 వరకు వయస్సు గల ఓటర్లు 6,257 ఉన్నారు. అందులో 3,552 మంది పురుషులు, 2,725 గురు మహిళలు ఉన్నారు.

శిల్పారామంలో సంబురాలు



ఉప్పల్: తెలంగాణ సాంప్రదాయ పండగ బతుకమ్మ పండగను ఉప్పల్ మినీ శిల్పారామంలో వేడుకగా జరుపుకున్నారు. శిల్పారామంలో నిర్వహించిన హ్యాండ్లూమ్ వస్త్ర ప్రదర్శన సందర్శకులతో కిటకిటలాడింది. పలు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.



ప్రకృతి పండగ బతుకమ్మ

మల్కాజిగిరి: తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక, ప్రకృతి పండగైన బతుకమ్మను సంతోషంగా జరుపుకోవాలన్నారు. బీఆర్ఎస్ మల్కాజిగిరి పార్లమెంట్ ఇన్‌చార్జి మర్రి రాజశేఖర్‌రెడ్డి ఎంగిలి పూల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా ప్రకృతిని ఆరాధిస్తూ పూలతో పూజిస్తూ ప్రభుత్వమే పండగ నిర్వహిస్తోందన్నారు.

అక్రమంగా మద్యం విక్రయిస్తున్న మహిళ అరెస్టు

కుషాయిగూడ: అక్రమంగా మద్యం విక్రయిస్తున్న ఓ మహిళను పోలీసులు అరెస్టు చేసిన ఘటన శనివారం కుషాయిగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. కుషాయిగూడ మార్కెట్ సమీపంలో వల్లేపు లలిత అనే మహిళ అక్రమంగా మద్యం విక్రయిస్తున్నట్లు సమాచారం అందుకున్న పోలీసులు ఆకస్మిక దాడులు చేసి ఆమెను అరెస్టు చేశారు. ఆమె వద్ద నుంచి సుమారు రూ.30 వేల విలువైన మద్యం సీసాలను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్‌కుమార్ తెలిపారు.

ఐదు కుటుంబాల్లో విషాదం

- ఆత్మహత్యకు పాల్పడిన నలుగురు మృతి
- మరో ఘటనలో మంటలంటుకొని గాయపడ్డ మహిళ మృతి


భాగ్యమ్మ(ఫైల్)


గంగా భవాని (ఫైల్)


పవన్ సందీప్ (ఫైల్)


దినేష్ దాస్(ఫైల్)

కుషాయిగూడ: ప్రమాదవశాత్తు మంటలు అంటుకొని గాయపడ్డ మహిళ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందగా వివిధ కారణాలతో మరో ముగ్గురు ఆత్మహత్యకు పాల్పడిన మృతి చెందిన ఘటనలు బుధవారం కుషాయిగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో వెలుగులోకి వచ్చాయి. ఉప్పల్ పరిధిలో మరొకరు ఆత్మహత్యకు పాల్పడ్డారు. కుషాయిగూడ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..

గ్యాస్ సిలిండర్ లీకైన ఘటనలో..

హెచ్‌బీకాలనీ, వెంకటేశ్వరనగర్ కాలనీలో నివసించే శాంతం భాగ్యమ్మ(48) ఇళ్లలో పని చేసుకుంటూ ఒంటరిగా జీవిస్తోంది. గత నెల 19న ఇంట్లో వంట చేస్తున్న సమయంలో గ్యాస్ సిలిండర్ లీకై మంటలు చీరకు అంటుకున్నాయి. స్థానికులు ఆమెను ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మంగళవారం రాత్రి మృతి చెందింది.

కుటుంబ కలహాలతో గృహిణి..

కుటుంబ కలహాల కారణంగా మనస్థాపం చెందిన గృహిణి ఆత్మహత్యకు పాల్పడి మృతిచెందిన ఘటన హెచ్‌బీకాలనీ, కృష్ణానగర్‌లో చోటు చేసుకుంది. వెస్ట్ గోదావరికి చెందిన శ్రీకాంత్, హైమగంగా భవానీ దంపతులు 3 ఏళ్ల క్రితం బతుకుదెరువు కోసం నగరానికి వచ్చి ప్రైవేటుగా ఉద్యోగం చేస్తున్నాడు. వారికి రెండు సంవత్సరాల వయసు ఉన్న పాప ఉంది. మంగళవారం మధ్యాహ్నం భార్యాభర్తల నడుమ గొడవ జరిగింది. మనస్థాపం చెందిన భవాని భర్త నిద్రిస్తున్న సమయంలో ఫ్యాన్‌కు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడి మృతిచెందింది.

ప్రేమ విఫలమై..

ప్రేమ విఫలమైందని మనస్థాపం చెందిన ఓ విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడి మృతిచెందిన ఘటన హెచ్‌బీకాలనీలో చోటుచేసుకుంది. ఎల్‌బీజీకి చెందిన విద్యార్థి హబ్సీగూడలోని ఓ ప్రైవేటు కళాశాలలో డిగ్రీ చదువుతున్నాడు. ప్రేమ విఫలమైందన్న కారణంతో ఇంటో సీలింగ్ ఫ్యాన్‌కు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడి మృతిచెందాడు.

ఆర్థిక ఇబ్బందుల కారణంగా..

ఆర్థిక ఇబ్బందులతో ఓ సీఐఎస్ఎఫ్ జవాన్ ఆత్మహత్యకు పాల్పడి మృతిచెందాడు. జార్ఖండ్‌కు చెందిన సీఐఎస్ఎఫ్ జవాన్ దినేష్ దాస్ రెండు సంవత్సరాల క్రితం బదిలీపై నగరంలోని కేంద్ర ప్రభుత్వరంగ సంస్థ ఎన్ఎఫ్‌సీకి వచ్చాడు. భార్యతో కలిసి ఎన్ఎఫ్‌సీ క్వార్టర్స్‌లో నివాసం ఉంటున్నాడు. సంతానం లేరు. అప్పుల బాధ తాళలేక ఇంట్లోనే ఫ్యాన్‌కు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడి మృతి చెందినట్లు ఎస్ఐ వెంకన్న తెలిపారు.

అనారోగ్యంతో వ్యక్తి ఆత్మహత్య

ఉప్పల్: అనారోగ్యంతో బాధపడుతున్న యువకుడు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన ఉప్పల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో బుధవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఉప్పల్ హనుమసాయినగర్‌లో నివాసముండే శ్రీనివాస్‌రెడ్డి కుమారుడు అన్విత్‌రెడ్డి(25) కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. దీంతో మనస్థాపానికి గురై బుధవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ మార్చురీకి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

గెలిపించండి.. కంటికి రెప్పలా కాపాడుకుంటా


నాచారంలో బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న బండారి లక్ష్మారెడ్డి

బండారి లక్ష్మారెడ్డి

మల్లాపూర్: రానున్న ఎన్నికల్లో తానను గెలిపిస్తే ఉప్పల్ నియోజకవర్గం ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని బీఆర్ఎస్ ఉప్పల్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి అన్నారు. బుధవారం నాచారం డివిజన్ బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనాన్ని జీహెచ్‌ంసీ స్టాండింగ్ కమిటీ సభ్యులు, నాచారం కార్పొరేటర్ శాంతి సాయిజెన్‌శేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆత్మీయ సమ్మేళనంలో బండారి లక్ష్మారెడ్డి మాట్లాడారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో మరోమారు విజయఢంకా మోగించేందుకు బీఆర్ఎస్ శ్రేణులు కలిసికట్టుగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యకర్తకు ఏ కష్టం వచ్చినా తాను ముందుంటానని విద్యా, వైద్య విషయంలో తానను నేరుగా కలవొచ్చన్నారు. అనంతరం కార్యకర్తలు, నేతలు భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని ప్రమాణం చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంబీసీ చైర్మన్ తాడురి శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్ గొల్లూరి అంజయ్య, బీఆర్ఎస్ నాచారం డివిజన్ అధ్యక్షుడు మేకల ముత్యంరెడ్డి, ప్రధాన కార్యదర్శి కొరపాక అంజి, ఈఎస్ఐ డైరెక్టర్ వేముల మారయ్య తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా...

ఓటర్ ముసాయిదా ప్రచురణ పరిశీలన


ఓటరు ముసాయిదాను జాబితాను పరిశీలిస్తున్న కమిషనర్

బోడుప్పల్: బోడుప్పల్ నగర పాలక సంస్థ పరిధిలో అన్ని పోలింగ్ స్టేషన్‌లలో బుధవారం చివరగా ప్రచురించిన ఓటరు ముసాయిదా జాబితాను కమిషనర్ జి.వేణుగోపాల్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని పోలింగ్ స్టేషన్లలో సంబంధిత బీఎల్ఓల వద్ద ఓటరు తుది జాబితా ప్రచురణ కాపీలు అందుబాటులో ఉంటాయన్నారు. కార్యక్రమంలో ఎలక్షన్ విభాగం అధికారి సంగీత, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

మైనంపల్లి ప్రత్యేక పూజలు



అల్వాల్: మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు, ఆయన సతీమణి వాణి అల్వాల్ బాలాజీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ఈవో వీరేశం వారికి స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ త్వరలోనే ఎన్నికల కార్యాచరణ ప్రకటిస్తానన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ జితేంద్రనాథ్, లక్ష్మీకాంత్ రెడ్డి, సురేందర్‌రెడ్డి, వెంకటరామిరెడ్డి, రాజసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రేవంత్ కుటుంబసభ్యులకు అండగా ఉంటా..


రేవంత్ కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న మైనంపల్లి హన్మంతరావు

మల్కాజిగిరి: ఎంఎస్ చేయడానికి చికాగో వెళ్లి మృతి చెందిన మల్కాజిగిరి మారుతీనగర్‌కు చెందిన రేవంత్ కుటుంబ సభ్యులను స్థానిక ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు పరామర్శించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ ఘటన దురదృష్టకరమని, రేవంత్ కుటుంబసభ్యులకు అండగా ఉంటానన్నారు. కార్పొరేటర్ ప్రేమ్‌కుమార్, జీఎస్వీ సతీష్‌కుమార్, గుండా నిరంజన్ తదితరులు ఉన్నారు. రేవంత్ మృతదేహం శుక్రవారం నగరానికి చేరుకుంటుందని కుటుంబసభ్యులు తెలిపారు.

పర్యావరణ పరిరక్షణకు చేయూత అందించాలి


కల్నల్ సంతోష్ పార్కులో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమంలో బొనగిరి సురేష్‌యాదవ్

మల్కాజిగిరి: పర్యావరణ పరిరక్షణకు చేయూత అందించాలని క్లీన్ అండ్ గ్రీన్ ఫౌండేషన్ చైర్మన్ బొనగిరి సురేష్‌యాదవ్ పిలుపునిచ్చారు. గురువారం సఫిల్‌గూడలోని కల్నల్ సంతోష్ పార్కులో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణకు అవకాశం ఉన్న ప్రతి ఒక్కరూ మొక్కలను పెంచాలన్నారు. మొక్కలను పెంచడమే కాకుండా పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం కూడా ముఖ్యమన్నారు. కార్యక్రమంలో క్లీన్ అండ్ గ్రీన్ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

మృత్యువుతో పోరాడి ఓడిన శివచరణ్


కుటుంబ సభ్యులతో శివచరణ్


2017లో ఆర్థికసాయం అందజేసిన బీఎల్ఆర్

- చిన్నారుల దుస్థితిపై 2017లో సాక్షిలో కథనం
- అప్పట్లో స్పందించిన బీఎల్ఆర్ ట్రస్ట్
- పిల్లల చికిత్సకు ముంబై పంపిన బీఎల్ఆర్
- మందులు వాడుతున్నా దక్కని ప్రాణాలు
- మృతుడి అన్న అఖిల్ పరిస్థితీ విషమమే..
- ఆందోళన చెందుతున్న తల్లిదండ్రులు

కుషాయిగూడ: అంతుచిక్కని వ్యాధితో పోరాడిన సందెపల్లి శివచరణ్ ఓడిపోయి మృత్యువు ఒడికి చేరుకున్నాడు. తీవ్ర అస్వస్థతకు గురై ఆదివారం ఇంట్లోనే ప్రాణాలు విడిచాడు. మృతుడి అన్న అఖిల్ పరిస్థితి కూడా విషమంగానే ఉందంటూ తల్లిదండ్రులు ఆవేదన చెందుతున్నారు. యాదాద్రి జిల్లా తుర్కపల్లి మండలం, ముల్కలపల్లి గ్రామానికి చెందిన సందెపల్లి ఉప్పలయ్య, పారిజాత దంపతులు చాలాకాలం క్రితం నగరానికి బతుకుదెరువు కోసం వచ్చి స్థానిక సోనియాగాంధీనగర్‌లో నివాసం ఉంటున్నారు. వారికి సందెపల్లి అఖిల్, సందెపల్లి శివచరణ్ ఇద్దరు కుమారులు. అయితే వీరిద్దరూ చిన్ననాటి నుంచే అంతు చిక్కని వ్యాధితో బాధపడుతూ ఆస్పత్రుల చుట్టూ తిరిగారు. వారు మస్క్యులర్ డిస్ట్రోఫీ అనే వ్యాధితో బాధపడుతున్నారని వైద్యులు తెలిపారు. నడవలేకపోవడం, నడుస్తూ పడిపోవడం వంటి లక్షణాలతో ప్రారంభమైన వ్యాధి రానురాను కదల్లేని పరిస్థితుల్లోకి తీసుకెళ్లింది. క్రమంగా చేతులు, కాళ్లు వంకరపోయి పూర్తిగా చచ్చుబడిపోవడంతో ఒకరు 12, మరొకరు 8వ ఏట నుంచి మంచానికే పరిమితమయ్యారు. పిల్లల దుస్థితిని తట్టుకోలేని తల్లిదండ్రులు ఆస్తులు అమ్మి వైద్యం చేయించినా ఫలితం దక్కలేదు.

తీవ్ర జ్వరంతో శివచరణ్ మృతి

ఈ క్రమంలో వారు 2017లో సాక్షిని ఆశ్రయించి తమ గోడు వెళ్లబోసుకున్నారు. పిల్లల దుస్థితిపై ఆడి.. పాడే.. వయస్సులో అంతుచిక్కని వ్యాధి అంటూ 2017 మే నెలలో సాక్షి దినపత్రిక కథనం ప్రచురించింది. సాక్షి కథనానికి స్పందించిన బీఎల్ఆర్ ట్రస్టు చైర్మన్, ప్రస్తుత బీఆర్ఎస్ ఉప్పల్ నియోజకవర్గ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి వారిని కలిశారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ముంబైలో వ్యాధికి సంబంధించి వైద్యం లభిస్తుందని, అందుకు తమకు స్తోమత లేదని బీఎల్ఆర్‌తో తల్లిదండ్రులు వాపోయారు. తనకున్న పరిచయాలతో అక్కడి వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని కోరి వైద్యం చేయించారు. జన్యుపరమైన వ్యాధితో బాధపడుతున్నారని కొంత కాలం మందులు వాడాలన్న వైద్యుల సలహా మేరకు మందులు వాడుతూ వచ్చారు. ఈ క్రమంలో తీవ్ర జ్వరంతో శివచరణ్ ఆదివారం మృతిచెందాడు. పెద్ద కొడుకు అఖిల్ పరిస్థితి కూడా విషమంగానే ఉందని తల్లిదండ్రులు విలపిస్తున్నారు. విషయం తెలుసుకున్న బీఎల్ఆర్ వారికి ఆర్థికసాయం అందజేసి ధైర్యం చెప్పారు.

మంత్రి హరీష్‌రావుకు కృతజ్ఞతలు



కాప్రా: మంత్రి హరీష్‌రావును ఉప్పల్ నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఉప్పల్ నియోజకవర్గంలో 100 పడకల ఆస్పత్రి నిర్మాణానికి జీవో విడుదల చేసిన సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా బీఎల్ఆర్ మాట్లాడుతూ.. ప్రజల ఆరోగ్యం పట్ల సీఎం కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకుంటుందన్నారు. కార్పొరేట్ ఆస్పత్రులకు దీటుగా ప్రభుత్వ ఆస్పత్రుల్లో పేదలకు మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నేతలు తాడూరి శ్రీనివాస్, కార్పొరేటర్ ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు పాల్గొన్నారు.

గంగపుత్ర ఆత్మగౌరవ భవనానికి శంకుస్థాపన


శంఖుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యేలు ముఠా గోపాల్, బేతి సుభాష్‌రెడ్డి తదితరులు

ఉప్పల్: కేసీఆర్‌తోనే బీసీల ఆత్మగౌరవం పెరిగిందని పలువురు వక్తలు అన్నారు. ఉప్పల్ భగాయత్‌లో బుధవారం గంగపుత్ర ఆత్మగౌరవ భవన నిర్మాణానికి ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్, ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి ముఖ్య అతిథులు హాజరై భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వంతోనే బీసీల ఆత్మగౌరవం పెరిగిందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తవితబోయిన గిరిబాబు, గంగపుత్ర సంఘం నాయకులు దిటీ మల్లయ్య, మెట్టు ధన్‌రాజ్, శ్రీహరి, గడప దేవేందర్, మంగలిపెల్లి శంకర్, కైరంకొండ యాదగిరి, గడ్డ సాయి, వెంపటి శ్రీనివాస్, పద్మనాభం, మేఘనాథ్, గంగప్రసాద్, సుక్కల స్వామి తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

పెండింగ్ పనులు పూర్తిచేయాలి



అల్వాల్: మచ్చబొల్లారం డివిజన్‌లోని ప్రెసిడెన్సీ కాలనీ-4, 10లో పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తిచేయాలని కోరుతూ బుధవారం కాలనీ వాసులు జోనల్ కమిషనర్ మమతను కలిసి వినతిపత్రం అందజేశారు. ఆమె వెంటనే స్పందించి అల్వాల్ సర్కిల్ అధికారులకు తెలియజేయడంతో అధికారులు కాలనీకి వచ్చి కొలతలు చేసుకొని వెళ్లారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు బాల్‌రెడ్డి, రంజాన్ అలీ, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాస్, సంకేత్, రమేష్‌నాయుడు, శివ, పాల్గొన్నారు.

యూజీడీ పనులు ప్రారంభం

మల్కాజిగిరి: సీతారాంనగర్‌లో రూ.27 లక్షలతో చేపట్టిన యూజీడీ పనులను కార్పొరేటర్ శ్రవణ్ ప్రారంభించారు. కార్పొరేటర్ మాట్లాడుతూ ఓపెన్ నాలాలు, దెబ్బతిన్న యూజీడీ ప్రాంతాల్లో నూతనంగా ఏర్పాటు చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో మేనేజర్ నవీన్, రవి, రామస్వామి, పెంటయ్య, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



అన్నివర్గాల సంక్షేమానికి పెద్దపీట


హెచ్‌బీకాలనీలో బతుకమ్మ చీరలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి, కార్పొరేటర్ ప్రభుదాస్

కుషాయిగూడ: రాష్ట్రంలో అన్ని వర్గాల సంక్షేమానికి సీఎం కేసీఆర్ పెద్దపీట వేశారని ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి అన్నారు. హెచ్‌బీకాలనీ వార్డు కార్యాలయంలో బుధవారం ఆయన కార్పొరేటర్ ప్రభుదాస్‌తో కలిసి బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. కాప్రా డీసీ ముకుంద్‌రెడ్డి, వార్డు కార్యాలయ అధికారి షానవాజ్, ప్రాజెక్టు అధికారి శ్రీనివాస్, సీఓ స్వామితో పాటుగా స్థానిక నేతలు దండెం నరేందర్, సాయికుమార్, జైపాల్, రాకేష్, రాజు, శేఖర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం


సీసీ రోడ్డు పనులను పారంభిస్తున్న కార్పొరేటర్ సబితా కిషోర్

అల్వాల్: వెంకటాపురం డివిజన్ సత్యసాయి ఎన్‌క్లేవ్‌లో రూ.30 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను కార్పొరేటర్ సబితా అనిల్‌కిషోర్ ప్రారంభించారు. కాలనీలో సమస్యలను తన దృష్టికి తీసుకురావాలని ఆమె కోరారు. కార్యక్రమంలో నరసయ్యగౌడ్, రాఘవేంద్ర, సీతారాం, అంజయ్య, కృష్ణమోహన్, సంతోష్, ప్రభాకర్, మల్లేష్, సాయికుమార్ పాల్గొన్నారు.

అర్హులకు 'డబుల్' ఇళ్లు కేటాయించాలి


సర్కిల్ కార్యాలయం వద్ద ధర్నా

మల్కాజిగిరి: మల్కాజిగిరి నియోజకవర్గంలో అర్హులైన వారికి డబుల్‌బెడ్‌రూమ్ కేటాయించాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం సర్కిల్ కార్యాలయం వద్ద ధర్నా చేసి డీసీకి వినతి పత్రం అందజేశారు. నాయకులు నాగరాజు, ఆర్‌కే శ్రీనివాస్ మాట్లాడుతూ అర్హులైన వారికి డబుల్‌బెడ్ రూమ్ కేటాయించలేదని, సర్వేలో అవకతవకలు జరిగాయని వాటిపై విచారణ జరిపి అర్హులైన వారిని గుర్తించాలన్నారు. కార్యక్రమంలో సదానందగౌడ్, నవీన్, నర్సింహగౌడ్ పాల్గొన్నారు.

మాదిగల విశ్వరూప పాద యాత్ర పోస్టర్ ఆవిష్కరణ



మేడిపల్లి: అలంపూర్‌లో ఈ నెల 7న ప్రారంభమవుతున్న మాదిగల విశ్వరూప పాదయాత్ర విజయవంతం చేయాలని మేడిపల్లిలోని తెలంగాణ అమరవీరుల స్తూపం వద్ద ఎమ్మార్పీఎస్ నాయకులు బండారి సాయి మాదిగ ఆధ్వర్యంలో బుధవారం ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు పంగ ప్రణయ్ కుమార్ మాదిగ హాజరై వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు బైరపాక సైదులు, రమేష్, గద్దల రవి, రోహిత్, రాజేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన వైద్య సేవలు అందించాలి

జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ శ్రీనివాస్



రామంతాపూర్: పరిధిలోని వెంకట్‌రెడ్డినగర్ ప్రభుత్వ పట్టణ ఆరోగ్య కేంద్రం స్థానిక ప్రజలు రాజకీయ పార్టీల నేతలు చేసిన పలు ఫిర్యాదుల మేరకు మంగళవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్ ఆస్పత్రిని ఆస్పత్రిని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన పారిశుద్ధ్యం, ఫార్మసీ స్టోర్, ల్యాబ్‌లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆస్పత్రి ప్రాంగణంలో పారిశుద్ధ్యానికి ప్రాధాన్యం ఇచ్చి ఎప్పుడూ పరిశుభ్రంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అదేవిధంగా రోగులకు అందించే వైద్య సేవల్లో అలసత్వం వహించవద్దని వైద్యులను ఆదేశించారు.

పేదలకు వరం గ్యారెంటీ పథకాలు

కాంగ్రెస్ సీనియర్ నేత ఆర్ఎల్ఆర్


కాంగ్రెస్ గ్యారెంటీ పథకాలను ప్రచారం చేస్తున్న రాగిడి లక్ష్మారెడ్డి

రామంతాపూర్: డివిజన్ పరిధిలోని వివిధ బస్తీల్లో, కాలనీలో నియోజకవర్గ కాంగ్రెస్ సీనియర్ నేత రాగిడి లక్ష్మారెడ్డి మంగళవారం పర్యటిస్తూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీ పథకాలతో పాటు వివిధ సంక్షేమ డిక్లరేషన్ల గురించి వివరిస్తూ విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల కోసం కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ సంక్షేమ పథకాలు పేదలకు వరం అన్నారు. కార్యక్రమంలో డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు మహ్మద్ రఫిక్, టీపీసీసీ సభ్యులు వినోద్‌ముదిరాజ్‌తో పాటు కాంగ్రెస్ నేతలు సుధాకర్‌చారి, సందీప్, మల్లేష్, రజాక్, మంజుల, జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

ఆపదలో ఉన్నవారికి అండ బీఎల్ఆర్ ట్రస్టు


ఆర్థికసాయం అందజేస్తున్న బీఎల్ఆర్ ట్రస్టు ప్రతినిధి గుమ్మడి జంపాల్‌రెడ్డి

కుషాయిగూడ: ఆపదలో ఉన్న పేదలకు బీఎల్ఆర్ ట్రస్టు చైర్మన్, బీఆర్ఎస్ ఉప్పల్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి అండగా నిలుస్తారని ట్రస్టు ప్రతినిధి గుమ్మడి జంపాల్‌రెడ్డి అన్నారు. అనారోగ్యంతో మృతిచెందిన హెచ్‌బీకాలనీకి చెందిన మల్యాల సరోజ కుటుంబ సభ్యులను బుధవారం వారు పరామర్శించారు. బీఎల్ఆర్ ఆదేశాల మేరకు వారికి ఆర్థికసాయం అందజేశారు. ఈ సందర్భంగా జంపాల్ మాట్లాడుతూ రాజకీయాలతో సంబంధం లేకుండా ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడమే బీఎల్ఆర్ ఆశయమన్నారు. కార్యక్రమంలో స్థానిక నేతలు పూస రమేష్, ఫర్వీన్, భారతి, కత్తుల రాజ్‌కుమార్, అంజయ్య, నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీని వీడను.. తప్పుడు ప్రచారం నమ్మొద్దు..

మౌలాలి కార్పొరేటర్ గున్నాల సునీతశేఖర్‌యాదవ్


సమావేశంలో మాట్లాడుతున్న కార్పొరేటర్ సునీత

మౌలాలి: బీజేపీని వీడనని, కొందరు గిట్టని వారు తప్పుడు ప్రచారం చేస్తున్నారని మౌలాలి కార్పొరేటర్ గున్నాల సునీతశేఖర్ యాదవ్ బుధవారం విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మౌలాలి డివిజన్ వ్యాప్తంగా ఎన్నో అభివృద్ధి పనులు చేసినట్లు తెలిపారు. తాను చేస్తున్న అభివృద్ధి పనులను చూసి ఓర్వలేక కొంత మంది తప్పుడు ప్రచారం చేస్తున్నారని, ప్రజలు నమ్మవద్దన్నారు. ప్రభుత్వం కేటాయించిన రూ.6 కోట్ల నిధులు వాడుకోకుండా ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు నిర్లక్ష్యం చేశారని మంత్రి మల్లారెడ్డి గుర్తు చేసిన విషయాన్ని ఆమె ప్రస్తావించారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్, కాంగ్రెస్‌లకు ప్రజలు బుద్ధి చెబుతారన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు గున్నాల చంద్రశేఖర్‌యాదవ్, డివిజన్ అధ్యక్షులు సాయిబాబు, తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్ పార్టీ ప్రకటించే అభ్యర్థికే పూర్తి మద్దతు

మల్కాజిగిరి: కాంగ్రెస్ పార్టీ ప్రకటించే అభ్యర్థికే పూర్తి మద్దతు ప్రకటిస్తామని మల్కాజిగిరికి కాంగ్రెస్ పార్టీ నేతలు పేర్కొన్నారు. మల్కాజిగిరి శ్రీదేవి ఫంక్షన్ హాల్‌లో ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు జీడీ సత్యనారాయణగౌడ్, సిరిగిరి నర్సింగరావు మాట్లాడుతూ దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీలో పదవులు లేకున్నా పనిచేస్తున్నామన్నారు. పార్టీ అధికారంలో రావడానికి అధిష్టానం నిర్ణయానికి కట్టుబడి ఉండాలన్నారు. నందికంటి శ్రీధర్ పార్టీ అభివృద్ధికి కృషి చేశారని, తొందరపాటుగా పార్టీకి రాజీనామా చేశారన్నారు. ఇప్పటికి ఇంకా పార్టీ అభ్యర్థిని ప్రకటించలేదని పార్టీ అభ్యర్థిని ప్రకటించిన తర్వాత సంపూర్ణ మద్దతు ప్రకటిస్తామన్నారు. ఇప్పటి దాకా పార్టీ నుంచి పోటీ చేసిన వ్యక్తులు వారి సొంత ప్రయోజనాలకే పార్టీని వీడారే తప్ప నిజమైన కార్యకర్తలు, నాయకులు పార్టీతోనే ఉన్నారన్నారు. సమావేశంలో నాయకులు వెంకటేష్‌యాదవ్ నాగేందర్‌గౌడ్, ఉమేష్ సింగ్, బీకే శ్రీను, పాండు, సానాది శంకర్, శ్రీధర్, రవీందర్‌రెడ్డి, పాషా, నాగరాజు, కృష్ణవేణి, ప్రభ, మోహన్‌యాదవ్, రాములుగౌడ్, గౌస్, ప్రవీణ్, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో కాంగ్రెస్ నాయకులు